# బంజారా భాషను పరిరక్షిస్తాం.

**బంజారా కళాకారులను అన్ని రకాలుగా ఆదుకుంటాం.**

**బంజారా ఆణిముత్యాలను వెలికి తీస్తాం.**

**బంజారాలకు రావలసిన అవార్డులు హక్కులు విషయంలో పూర్తి సహకారం అందిస్తాం.**

**డైరెక్టర్ రామ్ చంద్ర రమేష్ ఆర్య రాజ్య భాష గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.**




భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 13 (ఉదయం ఇల్లందు ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న బంజారా కళాకారుల కార్యక్రమం హైదరాబాదులోని రవీంద్ర భారతి కన్వెన్షన్ హాల్లో బంజారా జాతి సంస్కృతి పరిరక్షణపై జరిగే సభలో ముఖ్యఅతిథిగా డైరెక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య రాజ్య భాష గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హాజరై ప్రసంగించారు.దేశవ్యాప్తంగా బంజారాలను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని చెప్పారు. బంజారాల అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు తెలిపారు. బంజారాల్లో ఆశించిన స్థాయిలో విద్యా ప్రమాణాలు లేకపోవడంతో సామాజికంగా వెనుకబాటుతనానికి గురవుతూ ఆర్థిక సామాజిక విద్య వైద్యం రాజకీయం కళా రంగాల్లో వివక్షకు గురవుతూ బంజారా జాతి అంపశయ్యపై అల్లాడుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై భౌతిక దాడులు అత్యాచారాలు వరకట్నం వేధింపులు బాల్యవివాహాలు మితిమీరు పోయాయని వాటిని అరికట్టే బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. విద్య ద్వారా మాత్రమే బంజారా జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండుతాయని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ బంజారా జాతీయ కోశాధికారి బట్టు వెంకన్న మరియు బట్టు నాగేశ్వరరావు ప్రదర్శన బంజారాల ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు కలలు సంస్కృతిని రక్షించడంలో జాతీయస్థాయిలో వారు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. వారికి భరోసానిస్తూ అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బంజారా జాతికి రావాల్సినటువంటి రిజర్వేషన్స్ 8వ షెడ్యూల్లో చేర్చే వరకు మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కళాకారులకు రావలసినటువంటి అవార్డులు రివార్డులు ఉద్యోగ అవకాశాలను తప్పక కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. బంజారా జాతి వేషధారణలో అందర్నీ ఆశ్చర్యపరిచిన బట్టు వెంకన్న బ్రదర్స్ ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అధికారులు కళాకారులు పాల్గొన్నారు.